షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 21 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# కేటీఆర్ జైలుకే

- చంద్రమండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా... కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు
- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- భూసేకరణపై కుట్రలు చేసినందుకు ఊచలు లెక్కపెడతారన్న సీఎం
- డ్రగ్స్ దొరికితే కేసులు పెట్టవద్దా? అని ప్రశ్న
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్ని లెక్కలు చెబుతామన్న రేవంత్ రెడ్డి
- వేములవాడలో బండి సంజయ్‌పై తీవ్రస్థాయిలో మండిపడిన రేవంత్ రెడ్డి
- రెండుసార్లు గెలిపిస్తే సంజయ్ చేసిందేమీ లేదని విమర్శ
- కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానన్న సీఎం
- కేసీఆర్ వేములవాడ రాజన్నను కూడా మోసం చేశారని ఆగ్రహం
- మనసులో మాట బయటపెట్టిన సీఎ రేవంత్



వేములవాడ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌నుద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో వేములవాడలో నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన పాల్గొన్నారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. కొన్నేళ్లుగా వాయిదా పడుతూవస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. తమ మంత్రులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టులపై సమీక్షిస్తారని చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో కేటీఆర్ లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీకి కాదు.. చంద్ర మండలానికి వెళ్లి ఫిర్యాదు చేసినా తప్పు చేస్తే అరెస్ట్ అవడం ఖాయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ... భూసేకరణపై కుట్ర - మిగతా3లో



## కాళేశ్వరం విచారణకు కేసీఆర్ రావాల్సిందేనా

- కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు
- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్‌విచారణను స్పీడప్ చేసింది.
- ఆరోపణలు, అక్రమాలకు సంబంధించి ఇప్పటికే పలువురు అధికారులను విచారించింది కమిషన్
- ప్రాజెక్టు పనుల్లో అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఈ నెల 21న మరోసారి హైదరాబాద్‌కు రాబోతుందట

కరీంనగర్

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ హీట్ క్రియేట్ చేస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్‌విచారణను స్పీడప్ చేసింది. ఆరోపణలు, అక్రమాలకు సంబంధించి ఇప్పటికే పలువురు అధికారులను విచారించింది కమిషన్. ప్రాజెక్టు పనుల్లో అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఈ నెల 21న మరోసారి హైదరాబాద్‌కు రాబోతుందట. వచ్చే నెల - మిగతా3లో



## మరో మార్గంలో కొత్తగా వందే భారత్ రైలు

- ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- ఇప్పటికే సెమీ హైస్పీడ్ రైలు దేశవ్యాప్తంగా 50కిపైగా మార్గాల్లో దూసుకుపోతున్నది.
- ప్రస్తుతం ఈ కొత్త రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ
- ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం
- 272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్‌ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది




## ఈసీ కొరడా... ఏడుగురు పోలీసుల సస్పెండ్

- సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలు
- "అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు
- ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు
- దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి"
- ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం

## వణుకుతున్న హైదరాబాద్


తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.

3 రోజులుగా చలి తీవ్రత పెరిగిపోయింది

ముఖ్యంగా హైదరాబాద్ నగరం చలికి వణికిపోతోంది

అటు తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది.





## మావోయిస్టు అగ్రనేత కీలక నిర్ణయం

- రంగంలోకి పోలీసులు
- ఒడిశా స్టేట్ ఒపెన్ యూనివర్సిటీ ద్వారా ఎమ్ఏ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలి
- జైల్లో మొత్తం ఆరుగురు ఖైదీలు ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయం
- ఒడిశాలోని వివిధ జిల్లాల్లో జరిగిన విధ్వంసాల్లో మావోయిస్టు అగ్రనేత సవ్యసాచి పాండ ప్రమేయం ఉందనే అరోపణలు

## పోచారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్న కమిషనర్.

- పోచారం లో టిఎస్ బి పాస్ కు తూట్లు పొడుస్తున్న కమిషనర్
- నిబంధనలకు విరుద్ధంగా కమిషనర్ వ్యవహారం

**షణ్ముఖ వెలుగు ఘట్ కేసర్ ప్రతినిధి నవంబరు 20** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలంలోని పోచారం మున్సిపాలిటీలో ఇల్లు కట్టుకుంటే అనుమతులే అవసరం లేదంట కమిషనర్ ను ప్రసన్నం చేసుకుంటే చాలంటున్నారు స్థానికులు. వివరాల్లోకి వెళితే పోచారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తూ, అక్రమ నిర్మాణ దారుల వద్ద భారీగానే దండుకుంటున్నాడని తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్న కమిషనర్ అసలు పోచారం లో అనుమతుల కంటే అనుమతులు లేని నిర్మాణాలే చాలా ఎక్కువగా ఉన్నాయని, అక్రమ భారీ షెడ్డు లకు, బహుళ అంతస్తుల కు ఆద్యం పోస్తూ కమిషనర్ అందినకాడికి దండుకుంటున్నాడని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినా ఇవేమీ పట్టనట్టుగా కమిషనర్ వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణాలపై కమిషనర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా, మాకు సిబ్బంది సరిగా లేరంటూ ఇప్పుడిప్పుడే కొత్త సిబ్బందిని రిక్రూట్ చేస్తున్నామంటూ ఏవేవో కుంటు సాకులు చెబుతూ అక్రమ నిర్మాణ దారులకు వంత పాడుతూ నోటీసులు ఇవ్వకముందే, ఇచ్చామంటూ, స్థానిక ప్రజల్ని మభ్యపెడుతూ, తాను మాత్రం జేబులు నింపుకుంటున్నాడని, తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్న స్థానిక ప్రజలు. ఇక కొందరైతే జి ప్లస్ టు అనుమతులు తీసుకొని, నాలుగు లేదా ఐదు అంతస్తులు నిర్మిస్తున్నారని, మరి కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా నాలుగు ఐదు అంతస్తులు దర్జాగా నిర్మాణం కొనసాగిస్తుంటే





కనీసం అటు వైపు చూడకుండా,వారికి సహకరిస్తూ అందిన కాడికి దోచుకుంటు, నిబంధనలకు విరుద్ధంగా కమిషనర్ వ్యవహరిస్తున్నారని పలు ప్రజా సంఘాలు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా కమిషనర్ తన తీరు మార్చుకొని అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా చూడాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు కమిషనర్ తీరుపై ఫిర్యాదు



చేస్తామని హెచ్చరిస్తున్న స్థానిక ప్రజలు ప్రజాసంఘాలు

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 20: దేశ ప్రధాని నరేంద్ర మోది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లపై వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రైల్వే గేటు సమీప రహదారిపై సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఆలేరు మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నంద గంగేష్ లు మాట్లాడుతూ సంవత్సర కాలం గడిచి పోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇది చాలనట్లు విజయోత్సవాలు జరుపుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ బలపడుతుందననే భయంతోనే ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి పార్టీ పూర్తి మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ తొత్తుగా ఉంటూ నాడు తెలంగాణకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. తన తప్పు కప్పిపుచ్చుకునేందుకే బిజెపి పార్టీపై నిందలు వేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయని ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఎద్దేవా చేశారు. రైతు మహిళా నిరుద్యోగ సమస్యలను పక్కన పెట్టి హైడ్రా అంటూ కొత్త డ్రామాకు తెర లేపారని చెప్పారు. పేద ప్రజలను పక్కదోవ పట్టించడానికే మూసి సుందరీకరణ అంటూ ముందుకు రావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు బోగ శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి దశరథ మండల ప్రధాన కళ్లెం రాజు అంకిరెడ్డి శ్రీనివాస్ జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు సందీప్ మురళి ఓబీసీ పట్టణ అధ్యక్షులు సంపత్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పూల హనుమంతు నాయకులు వెంకటేష్ భాస్కర్ అమరేందర్ శంకర్ వద్దేపల్లి కిషన్ స్వామి సందీప్ సారయ్య పరశురాములు శివ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు గోదామును
# తగలబెట్టిన దోషుల సంగతేంటి..?

ప్రమాదం జరిగి ఏడు నెలలైనా నేరస్తులను పట్టుకోని పోలీసులు...
గన్నీ బ్యాగులను మాయం చేసేందుకే అగ్నిప్రమాదం డ్రామా...
పెద్ద నేత వంచన చేరితే దోషులను పట్టుకోరా...?
పెబ్బేరు పోలీసుల తీరుపై డిజిపి కి ఫిర్యాదు చేస్తాం...
బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



షణ్ముఖ వెలుగు పెబ్బేరు నవంబరు 20: పెబ్బేరు మార్కెట్ గోదాం లో అగ్ని ప్రమాదం జరిగి ఏడు నెలలు గడిచినా నేటికీ నేరస్థులను పట్టుకోలేదని.. దోషులను ఎప్పుడు పట్టుకుని శిక్షిస్తారని బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అధికారులను ప్రశ్నించారు. అగ్ని ప్రమాదానికి గురైన పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంను కాలిపోయిన సంచులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారిక లెక్కల ప్రకారం గోదాం లో 12.94 లక్షల గన్ని బ్యాగులు నిల్వ చేయగా అగ్ని ప్రమాదంలో అవి కాలి పోయాయని వాటి విలువ దాదాపు 10 కోట్లు రూపాయలు పైగానే ఉంటుందని అన్నారు అదే విధంగా మూడు గోదాములు సైతం ఎందుకూ పనికి రాకుండా పోయాయని వాటి నిర్మాణానికి సైతం రూ.10 కోట్లు ఖర్చవుతుందని వీటన్నింటికీ బాధ్యులెవరని ఎందుకు వారిని శిక్షించడం లేదన్నారు. అధికారులను ప్రమాద ఘటన వివరాలు అడిగితే తమకు తెలియదని బుకాయిస్తున్నారని గోదాం లో కరెంట్ కనెక్షన్ లేనందున షాట్ సర్క్యూట్ అవ్వటానికి కూడా వీలులేదన్నారు. ఇన్స్యూరెన్స్ ఉందని దానికి క్లెయిమ్ పెట్టుకున్నామని అధికారులు చెబుతున్నారు కానీ అందులో 7 లక్షల మేర గన్ని బ్యాగులు మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం జరిగిందన్న సమాచారం తమకు ఉందన్నారు. ఘటనకు 3 రోజులు ముందు డిఎస్ఓ సెలవుల పై ఎందుకు వెళ్లారని, ఈ కేసు పోలీసులకు అప్పగించినా ఎందుకు ఇంత కాలం కాలయాపన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. గతంలో ప్రెస్ మీట్ లు పెట్టుకుంటేనే అరెస్టులు చేసిన పెబ్బేరు పోలీసులు దోషులు ఎవరో తమకు తెలిసినా ఇన్ని రోజులుగా ఎందుకు మూగ బోయారని అన్నారు. ఇప్పటికైనా ఈ ఘటనకు కారుకు లెవరో తేల్చకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రికి రాష్ట్ర డీజీపీ లను కలిసి వారికి సమస్యను విన్నవిస్తానని అన్నారు. కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్ నాయకులు సితార వెంకటేశ్వర్లు రాఘవేందర్ యాదగిరి రమేష్ మ్యాదరి రాజు నాగరాజు పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## దూల పల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి, శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి దేవస్థాన రాజగోపురం ప్రారంభోత్సవం





షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి నవంబరు 20: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూల పల్లి లో శ్రీ సీతారామ చంద్ర స్వామి శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి ఆలయం లో నూతనంగా ప్రతిష్ఠించిన రాజగోపురం ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపులో పాల్గొని సం ఆయన మాట్లాడుతూ దైవారాధన తోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ఆ సీతారామచంద్ర స్వామి యొక్క ఆశీస్సులు చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గుబావి హనుమంతరావు, బూర్గుబావి సత్యనారాయణ, బి శివకుమార్, డప్పు నరేందర్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ప్రజలు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ కుల సంఘాల పెద్దలు కార్తీకమాస వన భోజన మహోత్సవానికి ఆహ్వానాలు అందజేశారు

## మేడిపల్లి పార్క్ సన్నిధానంలో
# అయ్యప్పలకు నిత్య అన్నదాన ప్రసాదం





షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 20: మేడిపల్లి ఫిర్జాదిగూడ లో గురుస్వాములు భాస్కర్ గురు స్వామి,నరేందర్ గురు స్వామి రమేష్ గురుస్వామి ఉపేందర్ గురుస్వామి మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప కన్య స్వాములు కత్తి స్వాములు గద స్వాములు నిత్య పూజలు అందుకుంటున్నారు. భాస్కర్ గురు స్వామి మాట్లాడుతూ స్వాములు ఎవరైనా పడిపూజ చేయాలనుకుంటే మా గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. పడి పూజ కోసం శాస్థ సేవ సమితి బుద్ధనగర్ కాలనీ రోడ్ నెంబర్ -3 పీర్జాధిగూడ మేడిపల్లి పార్క్ సన్నిధానంలో అందుబాటులో ఉంటామని తెలిపారు. 22వ తారీకు నుంచి అయ్యప్పలకు నిత్య అన్నదానం ప్రసాదం కలదని చెప్పారు.

# మేడిపల్లి గ్రామంలో ఉచిత గుండె వైద్య శిబిరం



షణ్ముఖ వెలుగు మెట్ పల్లి రూరల్ ప్రతినిధి నవంబర్ 20: కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామం లో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి డాక్టర్ విజయ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మేడిపల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా సెలవుల తో సంబంధం లేకుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పీసు తిరుపతి రెడ్డి, ఇండియన్ యూత్ సభ్యులు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీలో చేరిన మానాయకుంట గ్రామస్థులు



షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 20: అడ్డ గూడూరు మండల పరిధిలోని మానాయకుంట గ్రామంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు శాంతి కుమార్ ఆధ్వర్యంలో పలువురు వివిధ పార్టీలకు రాజీనామా చేసి సిపిఐ పార్టీలో చేరారు. సిపిఐ పార్టీలో చేరిన నాయకులకు సిపిఐ మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్ ఎడ్ల వెంకటయ్య లు విప్లవ అభినందనలు తెలుపుతూ పార్టీలో చేరిన నాయకులను సాదరంగా ఆహ్వానించి సిపిఐ పార్టీ కండువా కప్పారు. సందర్భంగా మాట్లాడుతూ మండలంలో రైతులు కొనుగోలు కేంద్రాలు తీసుకు వచ్చిన వరి ధాన్యాన్ని, సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన పత్తి కొనుగోలు ను వేగవంతం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ అవిలమల్లు సైదులు సుందరయ్య శ్రీను తదితరులు పాల్గొన్నార.

## వంచగూడెంలో
## పశుసంవర్ధక శాఖ అవగాహన సదస్సు




షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 20: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలోని వంచగూడెంలో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్సతో పాటు ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. చూడి పరీక్షలు నిర్వహించి దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. రైతులకు కృత్రిమ గర్భధారణ మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించారు. అదే విధంగా విటమిన్ ఇంజెక్షన్ లు ఇవ్వడంతో పాటు పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ విఏఎస్ డాక్టర్ నవీన్ రెడ్డి సూపర్వైజర్ భాను చందర్ గోపాల మిత్రులు శ్రీకాంత్ కుమారస్వామి సుధాకర్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి
## విరాళం అందించిన దాసరి జములమ్మ




షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 20: పెబ్బేరు పట్టణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ హాల్ కోసం బుదవారం పెబ్బేరు పట్టణ మాజీ వార్డు సభ్యులు దాసరి జములమ్మ 10 వేల 16 రూపాయలు విరాళంగా అయ్యప్ప స్వాములకు అందజేశారు అలాగే ఎల్లారెడ్డి స్వామి 5016 రూపాయలు విరాళంగా అందజేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వడ్డే ఈశ్వర్ గురుస్వామి మేకల యల్లయ్య యాదవ్ గురుస్వామి ఎల్లారెడ్డి వారి కుటుంబ సభ్యులు పెద్ద రాములు చిన్న రాములు రవికుమార్ గురు స్వాములు మోహన్ కుమార్ మధు మన్యం కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

## నూతన దంపతులను
## ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి



షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి నవంబరు 20: పెబ్బేరు మండల మాజీ ఎంపీపీ పద్మావతి వెంకటరమణల కుమారుడి వివాహానికి హాజరు కాకపోవడంతో బుధవారం పెబ్బేరు లోని వారి నివాసంలో నూతన దంపతులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడి వివాహ విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ రంగాపురం రాంచంద్రారెడ్డి దయాకర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జన గణన కు విధిగా అందరు సహకరించాలి



షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి నవంబరు 20: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ కులాల జన గణన కు ప్రజలు సహకరించాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణా రావు అన్నారు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కుల గణన కోసం వచ్చిన ఉద్యోగులకు కృష్ణారావు కుటుంబ వివరాలను అందజేశారు రాజకీయ ఉద్యోగాలలో బీసీలకు జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది అని జువ్వాడి కృష్ణారావు అన్నారు

# సీఎం పై తప్పుడు ఆరోపణలు చేస్తే తరిమి కొడతాం

**రైతులకు బోనస్ అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 20:** రేవంత్ రెడ్డి సీఎం అవడంతో జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మరోసారి తప్పుడు ఆరోపణలు చేస్తే హరీష్ రావును తరిమి కొడతామని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్ ఘాటుగా హెచ్చరించారు. వనపర్తి జిల్లా మదనా పురం మండల కేంద్రంలోని ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఓడిపోయిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలను వెంట బెట్టుకుని వస్తే తప్పుడు ప్రచారాలు తమాషాలు చేస్తే మా పాలమూరు ప్రజలు కండ్లు ఎర్రజస్తే కొట్టుకుపోతారు హరీష్ రావు అన్ని ఆరోపణలు చేశారు.చూస్తూ ఊరుకోరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హరీష్ రావు కురుమూర్తి పర్యటన సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై సిగ్గు లేకుండా అభాండాలు వేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆరోపించారు. రైతులకు రుణ మాఫీ చేస్తామని పదేళ్లపాటు కాలయాపన చేసి, అన్నదాతలను నిలువునా మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రుణ మాఫీ పై మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. అయ్యా హరీష్ రావు మీ మామ రైతులకు రుణ మాఫీ చేస్తానని విడతలుగా రుణాలు మాఫీ చేస్తే అవి రైతులకు వడ్డీలకే సరిపోలేదని ఆరోపణలు చేసింద్రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిందని తెలిపారు.కానీ అక్కడక్కడ సాంకేతిక కారణాలతో రెండు లక్షల లోపు రుణాలు మాఫీ కానీ రైతులకు సైతం డిసెంబర్ లోగా రుణమాఫీ చేస్తామని ప్రభుత్వ ప్రకటించిందని తెలియజేశారు .సిగ్గు లేకుండా మాజీ ఎమ్మెల్యే నెల్విడి గ్రామ సమీపంలో నలుగురు బిఆర్ఎస్ కార్యకర్తలను వడ్ల కుప్పల వద్ద పెట్టించి కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయించడం సిగ్గుచేటు అన్ని అన్నారు మొన్న లగచర్ల లో కూడా ఇదే తరహా కుట్రలు చేసి రాష్ట్రంలో అరాచకాలకు తెర లేపారని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అరాచకాలను దీటుగా ఎదుర్కొంటామని,మీకు సరైన సమయంలో ప్రజలు మరోసారి బుద్ధి చెబుతారని ఘాటుగా సమాధానం చెప్పారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ. 7 లక్షల 12 వేల కోట్ల అప్పు చేసి అప్పుల ఊబిలోకి నెట్టిన ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుకుంటూ ఇచ్చిన మాట మేరకు, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం పై కుట్ర పూరితంగా అసత్య ఆరోపణలు చేయడం హరీష్ రావు నీ చేతకానితనానికి నిదర్శనమని అన్నారు

గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల తెరిచి రైతుల నుండి 6 నుండి 7 కిలోల చొప్పున తాలు,తరుగు పేరిట దోచుకోవడమే కాక కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయకుండా, రైతులకు సరిపడా గన్ని బ్యాగులు ఇవ్వకుండా రైతులను మోసం చేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీ ది అని అన్నారు. అవినీతి అక్రమాలకు మీ పాపాలకు రైతుల ఉసురు తగిలి బిఆర్ఎస్ పార్టీ, రైతుల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయడం, కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయడమే కాక, గన్ని బ్యాగుల లోటు లేకుండా రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి, మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బోనస్ వల్ల రైతు కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని తట్టుకోలేక కంట్లో నిప్పులు పోసుకుంటూ ముఖ్యమంత్రిపై తప్పుడు



ఆరోపణలు చేయడం సిగ్గులేని తనానికి నిదర్శనం అని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా కేవలం 15 రోజుల్లో రైతుల రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లు వారి ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికే రోల్ మోడల్ గా నిలవడం తట్టుకోలేక నువ్వు, నీ మామ,నీ బామ్మర్ది కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు

## తీన్మార్ మల్లన్న టీం సభ్యుని చొరవతో సమస్యకు పరిష్కారం



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 20:** మరిపెడ మండలం నీలికుర్తి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బజారుకు పైపు లీకేజి వలన మంచి నీళ్లు రావడం లేదని ఈ విషయం తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు ముక్కంటి సాయి చరణ్ పటేల్ దృష్టికి ముత్యాలమ్మ బజార్ కు చెందిన మరగని రాకేష్ తీసుకు వెళ్లగా వెంటనే ఊరి ప్రజల సమక్షంలో కార్యదర్శి కి విషయం వివరించి తొందరగా వారికీ మంచినీళ్లు వచ్చేలా చేయాలనీ కార్యదర్శి కి తెలుపగా సహృదయం తో సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరించి వారి బజారు కి కొత్త పైపుల తో పైపు లైన్ వేయించి మంచి నీళు వారికి వచ్చేలా చేసిన కార్యదర్శి కి సాయి చరణ్ పటేల్ కు నీలికుర్తి ముత్యాలమ్మ తల్లి బజారు వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవి నాయక్



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 20:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు షేక్ హుస్సేన్ తండ్రి, కో ఆప్షన్ సభ్యులు ఖైరున్ మామ ఖాసీం మేస్త్రి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్ బుధవారం పరామర్శించారు. ఆయన కుమారుడు హుస్సేన్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఖాసీం ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కౌన్సిలర్ జాటోతు కౌసల్య గణేష్ తదితరులు ఉన్నారు

## పదవ జోనల్ స్థాయి క్రీడల్లో నర్సింహులపేట గురుకులం జయకేతనం...




**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి నవంబరు 20:** 10 వ జోనల్ స్థాయి క్రీడలు రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల /కళాశాలలో జరిగాయి. ఇందులో టిజిఎస్ డబ్ల్యూఆర్ ఎస్/జేసీ (జి) నర్సింహులపేట మరిపెడ విద్యార్థులు పలు క్రీడా పోటీలలో జయకేతనం ఎగురవేశారు. 8 వ తరగతి కి చెందిన గుగులోతు అంజలి 10 వ జోనల్ స్థాయి క్రీడల్లో 07 పతకాలను సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకొని నర్సింహులపేట స్కూల్ కు గుర్తింపు తెచ్చింది 100 మీ, 200మీ, 400మీ, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో లో మొదటి బహుమతులు (గోల్డ్ మెడల్ )సాధించింది. అదే విధంగా అండర్ 17 కో కో మొదటి బహుమతి ఆర్ చందన టీం అండర్ 17 400మీ జి.శ్రీవాణి ద్వితీయ బహుమతి,అండర్ -17 చెస్ లో బి.దివ్య ద్వితీయ బహుమతులు సాధించారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ ఎ.అరుణశ్రీ, పిఈటి లు భవాని, సంతు, ఉపాధ్యాయులు అభినందించి అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు...

## వణుకుతున్న హైదరాబాద్

**హైదరాబాద్ :** తెలంగాణలో రాత్రిపూట ఉష్టోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో 3 రోజులుగా చలి తీవ్రత పెరిగిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరం చలికి వణికిపోతోంది. ఉత్తర, దక్షిణ భాగ్యానగరంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలంగాణలో ఉష్టోగ్రతలు పడిపోయి.. చలి తీవ్రత పెరిగింది. 3 రోజులుగా తెలంగాణలో ఇదే పరిస్థితి ఉంది. ఇటు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్టోగ్రతలు నమోదవుతున్నాయి. రాజేంద్రనగర్‌లో 12.4, బీహెచ్ఈఎల్‌లో 12.8 ఉష్టోగ్రతలు నమోదయ్యాయి. ఇబ్రహీంపట్నం శివార్లలో 11.4 నమోదైంది. ఉత్తర, దక్షిణ హైదరాబాద్ ఏరియాల్లో 13 నుంచి 15 డిగ్రీలో ఉష్టోగ్రతలు నమోదవుతున్నాయి.ఇక కోర్ హైదరాబాద్ సిటీలో పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఆయా ప్రాంతాల్లో 17 నుంచి 19 డిగ్రీల ఉష్టోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 8 రోజులు వాతావరణం ఇలానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో అత్యల్ప ఉష్టోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అటు తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని చాలాచోట్ల 10 నుంచి 12 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్టోగ్రతలు నమోదయ్యాయి.చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతుందని.. చిన్న పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి నుండి పిల్లలను రక్షించడానికి పిల్లలను వెచ్చని దుస్తులు వేయాలని.. వీలైతే లూజ్ ఉన్న దుస్తులు పైనుంచి మరొకటి వేయాలని వైద్యులు సూచిస్తు?ననారు. చిన్న పిల్లలకు జలుబు కాకుండా చూసుకోవాలని.. చలికాలంలో జలుబు అయితే తగ్గడం కష్టంగా ఉంటుందని చెబుతున్నారు. నవజాత శిశువు విశ్రాంతి తీసుకునేలా, శ్వాస సమస్యలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.చలికాలంలో వృద్ధులు తమ ఆరోగ్యంపై మరింత దృష్టి సారించాలని వైద్యులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, ఆస్తమా వంటి వ్యాధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు, హృద్రోగ సమస్యలు, ఇతరత్రా రోగాలకు గురయ్యే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. చల్లటి వాతావరణంలో కీళ్లనొప్పులు పెరుగుతాయని.. చలిలో వైరల్ ఫ్లూ ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని చెబుతున్నారు.చలికాలంలో వేడినీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆవిరి పడుతూ శ్వాసనాళాలను శుభ్రం చేసుకోవాలంటున్నారు. పాలు, పప్పులు, కూరగాయలు వంటి పోషకాలు, విటమిన్- సి కలిగిన పండ్లు తీసుకోవాలంటున్నారు. వృద్ధులు ఎక్కువగా విశ్రాంతి తీసుకుంటూ.. తగినంత నిద్రపోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. తేలికపాటి నడక, వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

## జ్యోతక్క చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు విప్ అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..












**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి నవంబర్ 20:** మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కోమిరెడ్డి జ్యోతక్క అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కొమిరెడ్డి రాములు జ్యోతక్క స్వల్ప వ్యవధి కాలంలోనే మరణించడం చాలా బాధాకరం అని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం కొరకు కొమిరెడ్డి జ్యోతక్క ఎనలేని పోరాటం చేసిందని గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం కొరకు ఎంతో కృషి చేసిన గొప్ప నాయకులు వారిద్దరి అకాల మరణం మమ్మల్ని ఎంతో కలచివేసిందని వారి కుటుంబానికి వారి కుమారులకు మనో ధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాం అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు

ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ తాటిపత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ మాజీ డిసిసి అధ్యక్షులు కటకం మృత్యుంజయ కుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ ప్రభుత్వ విప్ ఆరే పల్లి మోహన్ మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఎండి షాకీర్ మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

**కొమిరెడ్డి జ్యోతక్క సేవలు చిరస్మరణీయం కాంగ్రెస్ నాయకులు**

మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క పెద్ద కర్మ కార్యక్రమంలో భాగంగా వి ఆర్ ఎం గార్డెన్స్ లో వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు మెట్ పల్లి ప్రాంత ప్రజలకు కొమిరెడ్డి రాములు జ్యోతి అందించిన సేవలు ప్రజలు ఎప్పటికి మర్చిపోరని పేర్కొన్నారు.. కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందె భవిత రాణి, రాష్ట్ర కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, వెంకట గిరి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, ఎం డి మెహబూబ్ ఖాన్, కల్లెడ గంగాధర్, తోగిటి నాగరాజు,బైండ్ల శ్రీకాంత్ యండి జాఫర్, సింగారపు అశోక్, ముద్దం ప్రశాంత్ యండి మాజీద్,కోరే రాజ్ కుమార్ నల్లూరి సాగర్ అమ్ముల పవన్,యండి సమీర్ సర్కార్,కనుక దినేష్, దాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కొమిరెడ్డి జ్యోతక్క కు ఘన నివాళి అర్పించిన కార్యకర్తలు అభిమానులు**

మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క పెద్ద కర్మ కార్యక్రమం స్థానిక వెల్లుల్ల రోడ్డు లోని వి ఆర్ ఎం గార్డెన్ లో పెద్ద కర్మ కార్యక్రమం బుధవారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమానికి అభిమానులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు జ్యోతక్క చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ దుకః సాగరంలో మునిగిపోయారు జ్యోతక్క చేసిన సేవలు కొనియాడుతూ పలువురు ప్రసంగించి తీవ్ర భావోద్వేగానికి గురై కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు

ఈ కార్యక్రమానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇవి వేణుగోపాల్ మాజీ స్పీకర్ రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ ఎల్ రమణ జువ్వాడి కృష్ణారావు డాక్టర్ జె ఎన్ వెంకట్ మాజీ జడ్పిటిసి సునీత మల్లాపూర్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ వేం పేట నర్సారెడ్డి మేడిపల్లి మాజీ జడ్పిటిసి కుందారపు జలంధర్ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లేష్ మాజీ పోలీసు అధికారి దాసరి భూమయ్య మెట్ పల్లి సీనియర్ జూనియర్ న్యాయమూర్తులు జగిత్యాల జిల్లా న్యాయమూర్తి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్ పల్లి కథలా పూర్ మేడిపల్లి మండలాలకు సంబంధించిన కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి లు ఎంపిటీసీ లు మాజీ సర్పంచులు కోరుట్ల మెట్ పల్లి పట్టణ కౌన్సిలర్లు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు సుమారు పదివేల మంది పాల్గొని జ్యోతక్క చిత్రపటానికి నివాళులు అర్పించారు

## మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య అందరికి ఆదర్శం

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

పరీక్షలో పాసై మద్నూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అయిన అయిల్వార్ సౌజన్య రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ రోజు మంత్రుల నివాస సముదాయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తో కలిసి కామారెడ్డి జిల్లా, మద్నూర్ మార్కెట్ ఛైర్మన్ ఎన్నికైన సందర్భంగా.. మంత్రిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న అయిల్వార్ సౌజన్యను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. రాజకీయాల్లో ఎక్కడో ఒకచోట మార్పు మొదలు కావాలని.. అది సౌజన్య నుంచే మొదలైందని.. అందరు ఈ విధానాన్ని పాటిస్తే ప్రజలకు జవాబుదారిగా ఉండొచ్చని ఆయన అన్నారు. సాధారణంగా రాష్ట్రంలో ఏ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్నిక అయినా.. స్థానిక ఎమ్మెల్యేనో, మంత్రో సిఫారసు చేస్తారని.. కానీ, పరీక్షలు నిర్వహించి ప్రతిభ కలిగినవాళ్లు, చదువుకున్నవాళ్లు ఛైర్మన్ కావాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మంచి ప్రయత్నం చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. మూడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముగ్గురు సీనియర్ లీడర్లతో కలిపి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్నికకు కమిటీ వేసి, ప్రశ్నపత్రం రూపొందించి.. అందులో ఎక్కువ మార్కులు వచ్చిన టాపర్ ని ఛైర్మన్ చేయడం సహసోపేతమైన నిర్ణయమని, ఇది సమకాలిన రాజకీయాల్లో ఒక నూతన ఒరవడికి నాంది పలుకుతుందని ఆయన ఆశాభావంవ్యక్తం చేశారు. ప్రతీ ఎమ్మెల్యే ఇదే విధంగా ప్రయత్నిస్తే.. రైతులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాదు, గ్రామంలో, పంచాయితీ నిధులు దుర్విని యోగం కాకుండా గ్రామంలో నలుగురు వాలంటీర్లతో ఒక పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి నిధులు పక్కదారి పట్టకుండా మంచి ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొనియాడారు.

# ఈసీ కొరడా... ఏడుగురు పోలీసుల సస్పెండ్

**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలకు సంబంధించి బుధవారంనాడు తలెత్తిన వివాదంపై ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించింది. సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పాల్పడిన ఏడుగురు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు ఆదేశాలిచ్చింది. సస్పెండైన వారిలో కాన్పూర్, ముజఫర్‌నగర్ జిల్లాలకు చెందిన చెరో ఇద్దరు అధికారులు, మొరాదాబాద్ నుంచి ముగ్గురు అధికారులు ఉన్నారు.

"అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు. ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు. ఫిర్యాదు అందితే వెంటనే విచారణ ఉంటుంది. దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికల స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఫిర్యాదులు అందిన తక్షణమే చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో తెలియజేయాలని కూడా ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్, కతెహారి, ఖైర్, కుందర్కి, కర్హాల్, మజవాన్, మీరాపూర్, ఫుల్పూర్, సిషామౌ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం ఉప ఎన్నికల పోలింగ్ జరుగుతోంది.




### అఖిలేష్ ఫిర్యాదు

పోలీసు అధికారులు చట్టవిరుద్ధంగా ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు తనిఖీ చేస్తున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. కొన్ని కమ్యూనిటీలను ఓటు వేయకుండా నిరోధిస్తున్నారని, దీనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, చాలాచోట్ల తాము ఫిర్యాదులు చేశామని, ఏమి చేసైనా సరే నెగ్గాలని బీజేపీ కోరుకుంటోందని, అధికార యంత్రాగంపై ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు.

# మరో మార్గంలో కొత్తగా వందే భారత్ రైలు

భారతీయ రైల్వేశాఖ కొత్తగా మరో రూట్‌లో వందే భారత్ రైలును ప్రవేశపెట్టనున్నది. ఇప్పటికే సెమీ హైస్పీడ్ రైలు దేశవ్యాప్తంగా 50కిపైగా మార్గాల్లో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఈ కొత్త రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలోనే మరికొద్ది మార్గాల్లో రైల్వేశాఖ సెమీ హైస్పీడ్ రైళ్లకు శ్రీకారం చుట్టబోతున్నది. ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైల్ లింక్‌లో కశ్మీర్ నుంచి న్యూఢిల్లీకి అనుసంధానించే వందే భారత్ రైలును వచ్చే ఏడాది జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారని రైల్వేశాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ తెలిపారు. ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన చీనాబ్ రైలు వంతెనగుండా వెళ్తుందని పేర్కొన్నారు.




272 కిలోమీటర్ల యూఎస్‌బీఆర్ఎల్ ప్రాజెక్ట్‌లో రైల్వే 255 కిలోమీటర్ల పూర్తయ్యింది. కత్రా, రిసియా మధ్య 17 కిలోమీటర్లు డిసెంబర్ నాటికి పూర్తి కావాల్సి ఉంది. ఈ ఏడాది చివరి వరకు ప్రాజెక్టు పూర్తవుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించాల్సి ఉందని.. ఇప్పటికే సాంకేతిక బృందాలు తనిఖీ చేసి ప్రామాణికంగా ఉండేలా చూస్తున్నారన్నారు. ప్రధాని షెడ్యూల్ ప్రకారం.. జనవరిలో వందే భారత్ రైలు ప్రారంభోత్సవం ఉంటుందని రైల్వేమంత్రి రవ్‌నీత్ సింగ్ పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని పరిశీలించిన తర్వాతే ప్రారంభోత్సవం తేదీని నిర్ణయించన్నట్లు మంత్రి పేర్కొన్నారు. చలికాలంలో హైవేపై ట్రక్కులు, వాహనాల ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు లోయలో ప్రజలకు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. పర్యాటకానికి ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. ఇది కశ్మీర్ ప్రజలకు ఎన్‌డీఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి ఇచ్చిన బహుమతి అని పేర్కొన్నారు. గతంలో ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని.. గత ఎనిమిదేళ్లలో పనులు వేగవంతం చేశామన్నారు. ప్రాజెక్ట్‌లో పాలుపంచుకున్న ఉద్యోగులు, అధికారుల త్యాగాలు, కృషిని మంత్రి గుర్తు చేశారు. డిసెంబరు 25 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లోనూ ఈ ప్రాజెక్టుపై చర్చిస్తామన్నారు. ఇక వందేభారత్ టికెట్ ధర విషయానికి వస్తే.. ఢిల్లీ నుంచి కశ్మీర్‌కు కేవలం రూ.1,500 నుంచి రూ.2100గా నిర్ణయించినట్లు తెలుస్తున్నది. రైలు మార్గమధ్యలో జమ్మూ, శ్రీమాతా వైష్ణోదేవి కత్రాలో స్టాప్స్ ఉంటాయన్నారు. ప్రాజెక్టు అపారమైన పర్యాటక సామర్థ్యం కలిగి ఉందని.. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని పెంచుతుందన్నారు.

# దేశ రాజధాని మార్చాలంటూ కొత్త డిమాండ్

**తిరువనంతపురం :** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం తారాస్థాయికి చేరుతోంది. ఇక్కడ విపరీతంగా కాలుష్యం నమోదవుతోంది. చుట్టుపక్కల పరిశ్రమలు.. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతులు తమ పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల విపరీతంగా కాలుష్యం నమోదవుతున్నది. దీనికి చలి కూడా తోడు కావడంతో ఢిల్లీలో గాలి నాణ్యత మరింత క్షీణించింది. దీంతో అక్కడి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.. వృద్ధులు, చిన్నారులు శ్వాస కోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు శశి థరూర్ వినూత్న డిమాండ్ తెరపైకి తీసుకువచ్చారు. " ఢిల్లీలో కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. గాలి పీల్చడానికి అనువుగా లేకుండా పోతుంది. చాలామంది శ్వాస కోశ సంబంధిత వ్యాధుల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ రాజధానిగా ఢిల్లీ నగరాన్ని కొనసాగించాలా?" అంటూ ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతోంది. ఈ ఏడాది మరింత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గాలి నాణ్యత సూచి ఏకంగా 500 మార్క్ ను చేరుకుంది.. ఈ వాయు కాలుష్యానికి దట్టమైన పొగ మంచు తోడైంది. దీంతో గాలి నాణ్యత అధ్వానంగా మారింది. వాయు కాలుష్యం వల్ల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శశిధరూర్ కేంద్రంపై తీవ్రస్థాయిల విమర్శలు చేశారు.. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీ నగరాన్ని దేశ రాజధానిగా ఎందుకు కొనసాగించాలని ఆయన ప్రశ్నించారు. " ఢిల్లీ ప్రపంచం లోనే అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. ఇక్కడ అత్యంత ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాల్లో బంగ్లాదేశ్ రాజధాని ఢాకా రెండో స్థానంలో ఉంది. ఆ నగరంతో పోల్చి చూస్తే ఢిల్లీలో ఐదురెట్ల స్థాయిలో ప్రమాదకర కాలుష్యం ఉంది. కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. కేంద్రం పట్టించుకోవడం లేదు. ఇది అత్యంత విడ్డూరంగా ఉంది. నవంబర్ నుంచి జనవరి వరకు ఢిల్లీ నగరంలో నివాసం ఉండడానికి అవకాశం లేకుండా పోతోంది. ఇక మిగతా రోజుల్లోనూ ఇక్కడ జీవన సాగించడం అంతంత మాత్రం గానే ఉంది. ఇలాంటి పరిస్థితుల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా ఎందుకు కొనసాగించాలి" అని శశి థరూర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.ఢిల్లీలో కాలుష్యం పెరిగిన నేపథ్యంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్ కు చేరుకుంది. మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 494 కు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. నవంబర్ నెలలో ఇదే అత్యధికమని వారు వివరిస్తున్నారు. కాలుష్యం పెరగడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కళ్ళల్లో మంటలు, విపరీతమైన దురద, గొంతులో నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. ఇక రాజధాని ప్రాంతం మొత్తం గాలి పీల్చడానికి అనువుగా లేకుండా పోయింది. దట్టమైన పొగ మంచు నగరాన్ని మొత్తం కమ్మేస్తోంది.. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్ చూపించడం.. ఇది సివియర్ ప్లస్ కేటగిరీని సూచిస్తోందని అధికారులు చెబుతున్నారు. కాగా, ఢిల్లీలో పొగ మంచు, కాలుష్యం పెరిగిపోవడంతో భారత వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

# 22, 23 తేదీల్లో భారత్‌కు పుతిన్

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన అవకాశాలను అన్వేషిస్తున్నాయని, అయితే అది ఇంకా ఖరారు కాలేదని దౌత్య వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది జూలైలో ప్రధాని నరేంద్ర మోదీ మాస్కో పర్యటన సందర్భంగా పుతిన్‌ను కలిసినపుడు భారత్‌కు రావల్సిందిగా ఆయనను ఆహ్వానించారు. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఈ పరిణామాన్ని ధృవీకరించారు. పుతిన్ భారత పర్యటన తేదీలను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. 2022లో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చివరిసారిగా డిసెంబర్ 6, 2021న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి 21వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు కోసం భారతదేశాన్ని సందర్శించారు. కాగా, ఇప్పటి వరకు పుతిన్ పర్యటనపై మీడియాలో వచ్చిన కథనాలపై భారత్ అధికారికంగా స్పందించలేదు.అక్టోబరు 22–23 తేదీల్లో ప్రధాని మోదీ రష్యాలో పర్యటించిన కొద్ది రోజుల తర్వాత పుతిన్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత పర్యటన రానుంది. రష్యా ఫెడరేషన్ అధ్యక్షతన కజాన్‌లో జరిగిన 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ రష్యా వెళ్లారు. ఈ ఏడాది జులైలో ప్రధాని మోదీ మాస్కోను సందర్శించారు. 2024లో తొలిసారిగా ఆ దేశాన్ని సందర్శించారు. 22వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశం నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది.రష్యా మీడియా నివేదికల ప్రకారం, ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకు పాల్పడినందుకు పుతిన్‌కు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. రోమ్ శాసనం ప్రకారం, కోర్టు స్థాపక ఒప్పందం, ఎఅఅ సభ్యులు అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు, అనుమానితులను నిర్బంధించడానికి బాధ్యత వహిస్తారు. అయితే, భారతదేశం రోమ్ శాసనంపై సంతకం చేయలేదు. ఆమోదించలేదు. అందుకే పుతిన్ భారత్ పర్యటనను ఎంచుకున్నట్లు కథనాలు పేర్కొన్నాయి.




## ఆ వాయిస్ నాది కాదు.. అదంతా బీజేపీ కుట్ర.. బిట్‌కాయిన్ వివాదంపై సుప్రియా సూలే



ఆమె అక్రమ బిట్‌కాయిన్ లావాదేవీలకు పాల్పడినట్లు బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఎన్సీపీ నాయకురాలు సుప్రియా సూలే కొట్టిపారేశారు. బీజేపీ వెల్లడించిన ఆడియో క్లిప్స్‌లో ఉన్నది తన వాయిస్ కాదని, అదంతా బీజేపీ కుట్ర అని ఆమె చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసిన అనంతరం సుప్రీయా సూలే మీడియాతో మాట్లాడుతూ.. బిట్ కాయిన్ల గురించి ప్రచారంలో ఉన్న వాయిస్ నోట్స్, సందేశాలన్నీ నకిలీవని అన్నారు. కావాలనే బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది తనపై బురదజల్లే ప్రయత్నం చేశారని సూలే విమర్శించారు. ఈ విషయంలో ఎలాంటి ఆధారాలు లేవు కాబట్టి పోలీసులు తనను అరెస్టు చేయరనే నమ్మకం ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై ఇప్పటికే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశానని, తనపై అసత్య ఆరోపణలు చేసినందుకు ఎంపీ సుధాంశు త్రివేదికి పరువునష్టం దావా నోటీసులు పంపానని వెల్లడించారు. ఈ విషయంపై ఎక్కడ సమాధానం చెప్పేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ ఆరోపణలపై ఎన్సీపీ నేత అజిత్ పవార్ మాట్లాడుతూ.. తన సోదరి సుప్రియా వాయిస్ ఎలా ఉంటుందో తనకు తెలుసునని అన్నారు. ఆడియో క్లిప్‌లలో ఆమె వాయిస్ డబ్బింగ్ చేసినట్లుగా లేదని.. దీనిపై విచారణకు మద్దతిస్తున్నానని పేర్కొన్నారు. మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ తన కుమార్తెకు మద్దతు ఇస్తూ.. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయగల సామర్థ్యం కేవలం బీజేపీకి మాత్రమే ఉందని విమర్శించారు. మంగళవారం బీజేపీ ఎంపీ సుధాంశు త్రివేది మీడియాతో మాట్లాడుతూ.. పలు ఆడియో క్లిప్‌లను వినిపించారు. సుప్రియా సూలే, మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే, మాజీ పోలీసు కమిషనర్, ఇతరులతో కలిసి అక్రమ బిట్‌కాయిన్ లావాదేవీలకు పాల్పడ్డారని ఆరోపించారు. మాజీ పోలీసు అధికారి, డీలర్‌కు మధ్య జరిగిన చాట్‌ల స్క్రీన్‌షాట్‌లను కూడా చూపించారు. ఎన్నికల ఫలితాలను ప్రతిపక్ష మహా వికాస్ అఘాడికి అనుకూలంగా మార్చడానికి కుట్ర పన్నారని ఆరోపించారు.

## మావోయిస్టు అగ్రనేత కీలక నిర్ణయం..




**భువనేశ్వర్ :** ఒడిశాలోని బెర్హంపూర్ జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్న మావోయిస్ట్ అగ్రనేత సవ్యసాచి పాండ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒడిశా స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఎమ్ఏ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ చేయాలనుకుంటున్నట్లు ఆయన జైలు అధికారులకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెర్హంపూర్ సర్కిల్ జైలు ఎస్పీ డీఎన్ బరిక్ బుధవారం స్పందించారు. జైల్లో మొత్తం ఆరుగురు ఖైదీలు ఉన్నత విద్యను అభ్యసించాలని నిర్ణయించారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ ఖైదీలను సంబంధించిన పత్రాలను ఇప్పటికే యూనివర్సిటీకి పంపినట్లు ఆయన వివరించారు. వీరి పేర్లు యూనివర్సిటీలో ఎన్ రోల్ కాగానే.. ఈ కోర్సుకు సంబంధించిన స్టడీ మెటీరియల్ అందజేస్తామని చెప్పారు. జైల్లోనే వారు స్వయంగా చదువుకుని.. ఈ పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. రెండేళ్ల క్రితమే సవ్యసాచి పాండ ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా బీఏ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని జైలు ఎస్పీ గుర్తు చేశారు. అలా బీఏ పట్టా అందుకున్న.. ఆయన ఎమ్ఏ పట్టా అందుకునేందుకు కష్టపడుతున్నారని చెప్పారు. సవ్యసాచి పాండ వయస్సు ప్రస్తుతం 55 ఏళ్లు అని జైలు ఎస్పీ స్పష్టం చేశారు. ఏమ్ఏ చదువుతున్న వారిలో ఇద్దరు ఖైదీలు ప్రస్తుతం విచారణను ఎదుర్కొంటున్నారన్నారు. ఒడిశాలోని వివిధ జిల్లాల్లో జరిగిన విధ్వంసాల్లో మావోయిస్టు అగ్రనేత సవ్యసాచి పాండ ప్రమేయం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2014, జులై 14న పాండను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడికి స్థానిక కోర్టు జీవిత ఖైదు విధించింది. నాటి నుంచి ఆయన బెర్హంపూర్ జైల్లోనే శిక్షను అనుభవిస్తున్నారు. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులు లేని దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా ద్వయం లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో.. మావోయిస్టులను నిర్మూలించారు. జార?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో వీరి జాడ ఎక్కడ లేకుండా పోయింది. కానీ ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టుల ప్రభావం కొద్దిగా ఉంది. ఈ నేపథ్యంలో అబూజ్ మాడ్ లో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రం కంకణం కట్టుకుంది. దీంతో ఇటీవల కాలంలో ఆ రాష్ట్రంలో వరుస ఎన్ కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. దాంతో మావోయిస్టులకు వరుస దెబ్బ మీద దెబ్బ పడుతుంది. ఇంకోవైపు మావోయిస్టులు లొంగిపోవాలని కేంద్ర ఇప్పటికే పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. జన జీవన స్రవంతిలో కలిసి.. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టులను రాష్ట్ర ప్రభుత్వాలు సైతం సూచించిన విషయం విధితమే.

## పెళ్లికి ఒప్పుకోలేదని.. స్కూల్ టీచర్‌ను చంపిన వ్యక్తి

**చెన్నై:** తమిళనాడులో దారుణం జరిగింది. తంజావూర్ జిల్లాలో 26 ఏళ్ల స్కూల్ టీచర్ రమణి హత్యకు గురైంది. 30 ఏళ్ల మదన్ అనే వ్యక్తి ఆమెను హతమార్చాడు. వివరాల్లోకి వెళ్తే.. మల్లిపట్టణం గవర్నమెంట్ స్కూల్‌లో రమణి టీచర్‌గా పనిచేస్తున్నది. అయితే ఇటీవల రమణి, మదన్ కుటుంబ సభ్యులు పెళ్లి కోసం చర్చలు జరిపారు. కానీ పెళ్లి ప్రపోజల్‌ను రమణి నిరాకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఆవేశానికి గురైన మదన్.. ఆమెపై అటాక్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వ్యక్తిగతమైన కక్షతో మదన్ దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు, అతన్ని విచారిస్తున్నారు. మెడలో తీవ్రగాయాలైన రమణిని.. ఆస్పత్రికి తరలించారు. కానీ ఆమె మార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. పెళ్లికి రమణి నిరాకరించడంతో.. ఆమె స్కూల్‌కు వెళ్లిన మదన్.. తన చేతుల్లో ఉన్న పదునైన ఆయుధంతో మెడపై అటాక్ చేశాడు.

## గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా ఢిల్లీ



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల కాలంలో కాల్పులు, హత్యా ఘటనలు తరచు చోటుచేసుకోవడంపై కేంద్ర ప్రభుత్వంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఘాటు విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారిందంటూ కేంద్ర మంత్రి అమిత్‌షాను తప్పుపట్టారు. దేశరాజధాని గ్యాంగ్‌స్టర్ రాజధాని గా మారిందని అన్నారు. "ఢిల్లీ గ్యాంగ్‌స్టర్ల రాజధానిగా మారింది. నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయింది. ఎప్పుడైనా కాల్పులు జరుపుతాం, ఎవరినైనా చంపుతాం, ఎవరినైనా పొడుస్తాం అనుకుంటున్నారు. పోలీసులు అచేతనంగా ఉండిపోతున్నారు. ఢిల్లీ శాంతి భద్రతలు అమిత్‌షా చేతిలో ఉన్నప్పుడు ఢిల్లీవాసుల కోసం ఆయన ఏమి చేస్తున్నారు? శాంతిభద్రతల పరిస్థితి క్షీణించింది. దోపిడీలు, హత్యలు నిత్యకృత్యమవుతున్నాయి. అయినా సరే హోం మంత్రికి ఎన్నికల ప్రచారం తప్ప మరొకటి పట్టడం లేదు" అని మీడియాతో మాట్లాడుతూ అతిషి అన్నారు. ఈశాన్య ఢిల్లీలోని సుందర్ నగ్రిలో గత వారం హత్యకు గురైన 28 ఏళ్ల యువకుడి కుటుంబాన్ని ముఖ్యమంత్రి పరామర్శించారు. అనంతరం ఆమె ఢిల్లీలోని శాంతిభద్రతల పరిస్థితిపై మీడియాతో మాట్లాడారు. హతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com